
కథ

# రహస్యం




## వాసా ప్రభావతి

"ఎవరైనా ఇంటికి వస్తే అంత బాధ పడడం దేనికండీ! కాస్త భోజనం పెడితేనో, ఓ కప్పు కాఫీ ఇస్తేనో అరిగిపోతామా! ఇంటికొచ్చిన వారికి ఇంత పెడితేనో, మనకో యింత దొరుకుతుందంటారు! మరీ అంత పిసనారితనం పనికిరాదండీ!" రమాదేవి భర్తతో వాదిస్తూనే ఉంటుంది.

చలపతికి భార్య మాటలు వెగటుగా అనిపిస్తాయి. తాను ఎంతో కష్టపడి సంపాదిస్తున్న సంపాదన అలా అడ్డమైన వాళ్ళకోసం ఖర్చుపెట్టడం అమాయకత్వం అనుకుంటాడు.

చలపతికి గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగం. లంచాలు దొరికే సీటు. దీపముండగానే ఇల్లుచక్కపెట్టుకోవాలన్న తపన అతనిలో మరీ

ఎక్కువ. హైదరాబాదులో ఇల్లు కట్టుకోడానికి ఎంతో ఆలోచించాడు. బంధువులు, స్నేహితులు వగైరాలు ఇంట్లో మకాం పెడతారని భయం. చివరకు అద్దెల బాధపడలేక ఇల్లు కట్టాడు. అతని ఇష్టాఇష్టాలతో ప్రమేయంలేకుండానే బంధువులు, స్నేహితులు ఆ యింటికి వచ్చి వెడుతూనే ఉన్నారు.

"ఇదిగో! ఇంటికి ఎవరు వచ్చినా సరే నిర్మొహమాటంగా ఉండాలి. వెడతానంటే సరే అనాలి. ఉండమని ఎవరిని బతిమాలకు తెలిసిందా!" "ఇంటికి వచ్చిన వాళ్ళందరికి మర్యాద కోసం పాకులాడి కాఫీ కప్పులు అందించకు. వద్దంటే ఊరుకో! ఇదిగో వింటున్నావా!"

"ఇదిగో ఎవరినీ భోజనాలకుండమని బలవంతపెట్టకు. పుణ్యాపాపాల మీద నాకు నమ్మకం లేదు తెలిసిందా!" అలా అతను ఇంట్లో ఉన్నంతసేపు భార్యకు ఏదో చెబుతూనే ఉంటాడు. అతని బాధ పడలేక ఆవిడసరే అనడం నిత్యకృత్యమై పోయింది.

అంతలో ఒకరోజు అనుకోకుండా చిన్ననాటి స్నేహితుడు శంకరం భార్యతోసహితం వచ్చాడు. వారిచేతుల్లో పెట్టేబేడా చూసి చలపతి గుండెల్లో రాయిపడింది. శంకరం తను చేసే ఉద్యోగానికి రిజైన్ ఇచ్చినసంగతి, ఇక్కడ ఉద్యోగం వెతుక్కోడానికి వచ్చిన సంగతి చలపతితో చెప్పాడు.

చలపతిని చేతనైన సహాయం చెయ్యమని అడిగాడు కూడా. చలపతి ముభావంగా 'అలాగే చూద్దాం' అన్నాడు. చిన్ననాటి చనువుతో శంకరం 'ఒరే శంకరం' అంటూ చలపతి కౌగలించకుండానే ఎదురుచూశాడు. కాని చలపతి ముభావంగా ఉండటం గ్రహించాడు శంకరం, అతనిలో వచ్చిన మార్పును గ్రహించి శంకరం కూడా దూరంగానే ఉండిపోయాడు.

"ఇదిగో నా స్నేహితుడు కదాని మరీ మర్యాదలు చెయ్యకు. వెడతానంటే ఉండమని మొహమాటపెట్టకు. అసలే ఉద్యోగం లేదు? ఇక్కడే తిష్టవేస్తాడు జాగ్రత్త" వాళ్ళు వచ్చిననాడే పెళ్ళాన్ని హెచ్చరించాడు చలపతి.

శంకరం నాలుగు రోజుల్లో ఓ ఉద్యోగం సంపాదించుకున్నాడు. ఇల్లు చూసుకుని వేరుగా కాపరం పెట్టాలనుకున్న విషయం చెలపతికి తెలియజేశాడు.

"మన వెనుకపోర్షన్ ఖాళీగా ఉంది కదండీ! వాళ్ళని అందులో ఉండమని చెబుదామండీ! మీరు ఎప్పటికో కాని ఇంటికి రారు. వంటరిగా ఉండడానికి నాకు పగలూ రాత్రీ కూడా భయంగానే ఉందండీ! అందరూ అద్దె ఎంత ఇస్తున్నారో వీళ్ళని కూడా అంతే ఇమ్మని చెబుదాం!" భార్య మాటల్లో నిజముందనిపించింది చలపతికి.

"ఇదిగో అద్దెలో రూపాయి తక్కువైనా ఊరుకోను జాగ్రత్త" భార్యను మరోసారి హెచ్చరించాడు చలపతి. భర్త మాటలు బాధ కలిగిస్తున్నా రమాదేవికి అలవాటుగా మారాయి.

ఆరోజే శంకరం, లలిత వెనుక గదుల్లోకి మారారు. ఆ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉంటారు. వారిని చూస్తే ముచ్చటేస్తుంది రమాదేవికి. లలిత ఇల్లంతా ఎంతో నీటుగా సర్దుకుంది. చేసే ప్రతిపని మీదా ఆసక్తి ఎక్కువ. వీధివైపు శుభ్రంచేసి పూలకుండీలు కొని తెచ్చి సర్దింది. ఇంటి వెనుక ఖాళీస్థలం శుభ్రం చేసి కొత్తిమీర, తోటకూర, పాలకూర విత్తులు జల్లింది. వారంరోజుల్లో అవి పచ్చని మొలకలెత్తి వింత అందాన్ని తెచ్చాయి. ఇంటిముందు పాచి చేసి చుక్కల ముగ్గులు వేస్తోంది. ఆ ఇంటికో కొత్త అందాలు తెచ్చింది లలిత.

"నీళ్ళు తేరగా వచ్చినట్లు అలా దిమ్మరిస్తోందేమిటి? వాళ్ళిచ్చే అద్దంతా వాటర్ బిల్లుకే అయ్యేటట్టుంది. నేలంతా పాసే. ఆ ముగ్గంతా ఎవరిదంటావు?" చలపతి మాటలకు నివ్వెరపోయింది రమాదేవి. అతనికి ఏదోవిధంగా సర్దిచెప్పింది.

ఒకనాడు చలపతికి యాక్సిడెంటు అయిందని, హాస్పిటల్లో ఉన్నాడని ఇంటికి ఫోను వచ్చింది. పొంగివచ్చే దుఃఖం ఆపుకుంటూ గుండెరాయి చేసుకుంది రమాదేవి. శంకరం దంపతుల్ని తీసుకుని హాస్పిటల్‌కి బయలుదేరి వెళ్ళింది. బెడ్‌మీద అచేతనంగా ఉన్నాడు చలపతి. ఊపిరిపీల్చుకోలేకపోతున్నాడని ఆక్సిజన్ పెట్టారు. ఓ చేతికి సెలైన్ ఎక్కిస్తున్నారు. తల నిండా, కాళ్ళనిండా బాండేజులు, చలపతి అని చెబితే తప్ప ఎవరూ గుర్తుపట్టలేరు. పుట్టుక—చావు మధ్య పోరాటమే జీవితం కాబోలు" అనుకుంది రమాదేవి.

"రక్తం చాలా పోయింది. రక్తం ఎక్కించకపోతే ప్రాణానికే ప్రమాదం. అతనికిబ్లెడ్‌గ్రూపు ఇక్కడ లేదు" డాక్టర్లు తొందర చేశారు. రమాదేవికున్న ఆప్తులు ప్రస్తుతం శంకరం దంపతులే. తన భర్తను బతికించమని ప్రాధేయపడింది. చలపతి మారిపోయి మనసు కాని యంత్రంలా అయిపోయిన మనసున్న వ్యక్తి శంకరం. తన రక్తమిచ్చి చలపతి ప్రాణం కాపాడ్డానికి ముందుకొచ్చాడు. డాక్టర్లు శంకరం రక్తం తీసి పరీక్ష చేశారు. ఇద్దరీ ఒకే గ్రూపు రక్తం. శంకరం చేసిన రక్తదానంతో చలపతి తిరిగి ప్రాణంపోసుకున్నాడు. వారంరోజుల్లో చలపతిని ఇంటికి తీసుకువచ్చారు.క్రమంగా కోలుకుని మామూలు జీవితంలో పడ్డాడు చలపతి.

"ఇంటిస్థలం కొనుక్కుంటున్నానని ఒక్క 50 వేలు సర్దుబాటు చెయ్యమని, ఇంటి నుంచి డబ్బురాగానే తీర్చేస్తానని శంకరం రమాదేవి ద్వారా చలపతికి విన్నవించుకున్నాడు. శంకరానికి ఏదోవిధంగా సహాయపడాలని రమాదేవి కోరిక. "రోడ్డుమీదపడిపోయి ఉంటే ఎవరో పుణ్యాత్ములు హాస్పిటల్లో సమయానికి చేర్పించారు. వారు ఆదుకోకపోతే ఏం జరిగేదో కదా?" "జరగడానికేముంది. చస్తే బూడిదయ్యే వాడిని అంతేకదా!" "అదేమిటండీ అలా అంటారు?



### తేడా

"ఉదయానికి, సాయంత్రానికి తేడా ఏమిటీ?" అడిగాడు రాజేష్ తన కొలీగ్ కిరణ్‌ని.

'నిద్రలేచి ఆఫీసుకెళ్ళితే ఉదయం, మెలకువొచ్చి ఇంటికెళితే అది సాయంత్రం' వివరించాడు కిరణ్.

—బి.చంద్రశేఖరయ్య, రామసముద్రం.

### బట్టలు

పండక్కి వచ్చిన అల్లుడిని చూసి "ఏంటమ్మాయి! బస్సులోగాని నిలువుదోపిడీ చేశారా? అల్లుడుగారు గోచీతో వచ్చారు!?" తల్లిదండ్రులు అడిగారు కూతుర్ని.

లేదమ్మా! ఈసారి మీరు బట్టలు పెట్టకుండా ఎలా తప్పించుకుంటారో అని ఈ అవతారమెత్తాడు మీ అల్లుడుగారు" నిట్టూర్చుతూ అంది కూతురు.



శంకరం ప్రాణాలకు తెగించి తన రక్తం ధారపోసి మిమ్మల్ని బతకించాడు. అతనికి మనం ఋణ పడి ఉన్నామండీ!"

"వెర్రిదానా! మనం ఋణపడటమేమిటి? అతనే మనింటికి చేరి, మన తిండి తిని, మన నీళ్ళు తాగి మనకి ఋణపడ్డాడు.

అందుకే రక్తం నాకు ఇచ్చి ఋణం తీర్చుకున్నాడు. ఇంతకీ అసలు నా ప్రాణం గట్టిది కనక బతికి బట్టకట్టాను. ఇప్పటికేనా అర్థమయిందా!"

"మీ ప్రాణం గట్టిదికనక బతికారు నిజమే! కాని శంకరంలో దానగుణం ఉంది కనకే తన రక్తం ధారపోసి మిమ్మల్ని బతికించాడు.అతను ఇల్లు కట్టుకోడానికి స్థలం కొనుక్కోవాలనుకుంటున్నాడుట. ఒక్క 50 వేలు సర్దుబాటు చెయ్యమని అడుగుతున్నాడు. అతని రిటైర్‌మెంటు డబ్బు అందగానే ఇచ్చేస్తాడుట!"

"ఓసి! వెర్రి పెళ్ళామా! రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించే జీతపురాళ్ళు తిండికే చాలకపోతే అప్పెలా తీరుస్తాడు? నాలుగు రోజులు తిండిపెట్టమంటే పెట్టా! ఇంట్లో ఉంటానంటే ఉండమన్నా! ఇల్లు అద్దెకు కావాలంటే ఇచ్చా కానీ డబ్బు దగ్గర నెనెవరి మాటా వినను. 50 వేలు కాదు కదా 5 రూపాయలు కూడా అప్పుగా ఇవ్వను! ఇంక మరెప్పుడూ ఈ ప్రస్తావన చెయ్యకు?" "పిసినారితనమేకాదు? ఈ మనిషిలో మూర్ఖత్వం కూడా చాలా ఉంది? ఇంక ఈ మనిషిని మార్చడం ఎవరితరం కాదు? "రమాదేవి ఎంతో బాధపడింది. కోపంతో కుతకు తలాడింది. పొంగిన పాలలా తిరిగిచల్లారిపోయింది.

రానురాను చలపతిలో మరింత మార్పు కనబడుతోంది. బంగారు నగలు తెచ్చి బీరువాలో పెడతాడు. వాటిని పెట్టుకోకూడదని ఆవిడకు ముందే చెబుతాడు. నోట్లకట్టలు తెచ్చి ఇంట్లో పెడుతున్నాడు. వాటిని వాడకూడదని ఆజ్ఞాపిస్తాడు. ఆ డబ్బు ఎక్కడిదని అడిగే అధికారం ఆమెకులేదు. గొంతు పెంచి తిడతాడు.

క్రమంగా ఆలస్యంగా ఇంటికి రావడం, అలా వచ్చినప్పుడు అతని నోటినుండి దుర్వాసన. అతను తాగివస్తున్నాడని రమాదేవి ఇట్టేగ్రహించింది. అతనుపతనం దిశగా పయనిస్తున్నాడని తెలిసినా అతనిని నిలదీసి అడిగేది. అతను రెచ్చిపోయి కోపంతో చెయ్యి ఎత్తికొట్టబోవడం మొదలుపెట్టాడు.

"తనకు ఏమాత్రం వ్యక్తిత్వం లేని ఆ ఇంట్లో ఉండటం అవమానమే? అతనితో కాపురం చెయ్యడంకంటే ఆత్మహత్య నయం. అలా ఆత్మహత్య చేసుకుంటే, లేక విడాకులిస్తే నాలుగు రోజుల్లో మరో కన్య ఇల్లాలిగా ఆ ఇంట్లో అడుగు పెడుతుంది.

గడపదాటితే తనకు బతకడానికి ఏ ఆధారం లేదు? ఆదరించే తల్లిదండ్రులు కానీ ఆత్మీయులు కాని లేరు? వారిలో కూడా ఎంత స్వార్థమో? యాంటీ కరప్షన్ వారికి ఎవరైనా రిపోర్టు ఇస్తే ఎంతబాగుండునో?" అలా ఎన్నో విధాల ఆలోచిస్తోంది రమాదేవి.

"బహుశా ఆ బ్రహ్మ ఎలా ప్రవర్తిస్తాడో చూద్దామని రాతిని కరిగించి ఈ మనిషిని తయారు చేసి ఉంటాడని"మాత్రం నిర్ణయించుకుంది.

చలపతి ఆఫీసులో లంచాలు పుచ్చుకుంటున్నాడనే వార్త క్రమంగా అందరికీ తెలిసిపోయింది. ఎప్పుడు అతను పట్టుపడతాడోనని రమాదేవి భయపడుతూనే ఉంది.

ఒకనాడు హఠాత్తుగా యాంటీకరప్షన్ వారు చలపతి ఇంటిమీద రైడ్ చేశారు. వారిని ముందుగా చూసిన రమాదేవి నగలన్నీ మూట కట్టి లలిత చేతిలో పెట్టింది. ఏదోవిధంగా కాపాడమని వేడుకుంది. శంకరానికి కబురు చేసి చలపతిని ఆదుకోమని వేడుకుంది.

వచ్చినవారంతా ఇల్లంతా సోదా చేస్తున్నారు. ప్రతీవస్తువు పరిశీలిస్తున్నారు. వారికి బీరువాలో 50 వేలు కనబడ్డాయి. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేని చలపతి తలదించుకున్నాడు. శరీరమంతా చెమటతో తడిసిపోయింది. అతని కాళ్ళు వణుకుతున్నాయి. కళ్ళు చీకట్లు కమ్ముతున్నాయి.

అతని మనస్సు మొద్దుబారిపోయింది. సుఖదుఃఖాలకు అతీతంగా, నిర్వికారంగా నిలబడ్డాడు. కాలం కదులుతున్న జాడ అతనికితెలీదు. అయినా కాలం కదులుతోంది. "చలపతీ! చలపతి! నీ దగ్గర దాచుకున్న 509 ఇస్తావా? ఇదిగో ఇంటిస్థలం కొనడానికి ఎగ్రిమెంటు అయింది. ఇవిగో డాక్యుమెంట్లు" అప్పుడే అక్కడకు వచ్చిన శంకరం వాటిని చలపతికి చూపించాడు. "మీరు ఆయనతో పర్సనల్‌గా ఏమీ మాట్లాడకూడదు. అక్కడున్న యాంటీకరప్షన్ వారు అటంక పెట్టారు. వారే అతని చేతిలో ఉన్న పేపర్లు పరిశీలించారు. వారడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానమిచ్చాడు శంకరం. పైగా తనకు బీరువా లేకపోవడం వల్ల అతని బీరువా లాకర్లో దాచమని 50 వేలు ఇచ్చానని చెప్పాడు. శంకరం మాటలు చేతిలో ఉన్న డాక్యుమెంట్సును బట్టి నమ్మారు. 50 వేలు శంకరం చేతిలో పెట్టి వారు కదిలారు. ఏ ఆధారం దొరకనందున చలపతిని అరెస్టు చేయలేకపోయారు. శంకరం మాటల్లోని అంతరార్థం తెలియక రాతిబొమ్మలా నిలబడ్డ చలపతిలో వారు వెళ్లిన తరువాత చలనం ప్రారంభమయింది. అతని గుండెల్లో ఘనీభవించిన మానవత్వం కరగడం ప్రారంభించింది.

శంకరం తిరిగి 50 వేలు చలపతి చేతిలో పెట్టాడు. పెరట్లో మొక్కలమాటున దాచిన నగల మూట తెచ్చి లలిత తిరిగి రమాదేవికి అందజేసింది.

"ఎదుటివారిని అర్థం చేసుకోడానికి మనస్సుండాలండీ! మనిషికి యంత్రానికి మధ్య తేడా ఒక్క మనస్సే. మనిషి మనుగడకు అది చాలా అవసరం. మనిషి యంత్రంలా పనిచేయవచ్చు. కాని యంత్రం కాకూడదు. డబ్బు సంపాదించవచ్చు. డబ్బే జీవితం కాకూడదు. ప్రేమా, ఆదరణ, ఆత్మీయతా కోల్పోయినా ఎదుటిమనిషి మీద నమ్మకం కోల్పోకూడదు. తెలిసిందాండీ!" "ఇదిగో అవకాశం వచ్చిందని సుత్తి కొట్టి వాయించకు" చలపతి సమాధానికి భార్య రమాదేవి మనస్సు కుదుటపడింది. "ఇప్పటికైనా ఈ రాతి మనిషి మామూలు మనిషి అయ్యాడు. అంతేచాలు" అనుకుంది రమాదేవి. "ఒరేయ్ శంకరం నన్ను క్షమించరా" అంటూ శంకరాన్ని వాటేసుకున్నాడు చలపతి. చలపతి తిరిగి డ్యూటీకి వెడుతున్నాడు. కానీ మునుపటిలా ఫైలు మీదపెట్టే ప్రతీ సంతకానికీ మాత్రం చెయ్యి బల్లకిందకు సాగడంలేదు. ఇంటి దగ్గర పొదుపు సంగతీ ఎత్తడంలేదు.

ఇంతకీ యాంటీకరప్షన్ వారికి కంప్లైంటు ఇచ్చింది భార్య రమాదేవేనన్న విషయం రహస్యంగానే ఉండిపోయింది.


●



## కథ కంచికి...

మంచి కథలు రాస్తున్నారు. మీకు కథా వస్తువులు ఎక్కడ దొరుకుతున్నాయని వర్తమాన రచయితను ప్రశ్నించాడు ఓ విలేఖరి.

మా ఇంటిచుట్టూ కంచె ఉందండి, అక్కడ దొరుకుతాయని చమత్కారంగా చెప్పాడు రచయిత.



## బెడ్స్

"రాజేష్ వెడ్స్ కళ్యాణి" రాయమంటే, 'రాజేష్ "బెడ్స్" కళ్యాణి' అని రాశావు ఏమిటయ్యా అని అడిగాడు పెయింటర్‌ని ఓ పెద్దమనిషి.

'వెడ్స్ తర్వాత 'బెడ్స్' గదండి! అందుకే అలా రాశాను అన్నాడు పెయింటర్

—జి. సూర్యనారాయణరావు